క్లుప్తంగా

వైద్యశాఖ మంత్రికి సత్కారం



మంత్రిని సత్కరిస్తున్న వినోద్‌కుమార్

పెద్దపల్లిరూరల్: ప్రపంచ ఫార్మసిస్టు డే సందర్భంగా గురువారం రాష్ట్ర వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను జిల్లా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు, రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ సభ్యుడు మాదూరి వినోద్‌కుమార్ హైదరాబాద్‌లో సత్కరించారు. ఫార్మసీ కౌన్సిల్, ఫార్మసిస్టు సమస్యలపై చర్చించినట్టు వినోద్ తెలిపారు. నాయకులు తొడుపునూరి రాజు, నాగసాయి శ్రీకేశ్ తదితరులున్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



కండువా కప్పుతున్న మంత్రి లక్ష్మణ్‌కుమార్

ధర్మారం: మండలంలోని రచ్చపల్లికి చెందిన బీఆర్‌ఎస్‌కు చెందిన మాజీ సర్పంచు మోర సుధాకర్‌తో పాటు చామనపల్లికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు వేల్పుల నాగరాజు బుధవారం మంత్రి లక్ష్మణ్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మాజీ సర్పంచు మోర సుధాకర్‌తో పాటు ఆయన అనుచరులు 40 మంది, వేల్పుల నాగరాజు అనుచరులు 20 మంది మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

కొనసాగుతున్న మరమ్మతు పనులు

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం ఎరువుల కర్మాగారంలో మరమ్మతు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. మరమ్మతు కోసం యంత్ర సామగ్రి ప్లాంట్‌కు చేరుకోవడంతో మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. మూడురోజుల పాటు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. బుధవారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షంలో మరమ్మతు పనులు జరుగుతున్నాయి. రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉండడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్‌ఎఫ్‌సీఎల్ యాజమాన్యంపై ఒత్తిడి తెస్తున్నాయి. కర్మాగారంలో మరమ్మతు పనులు మరో మూడు రోజుల్లో పూర్తవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు.

మెస్ చార్జీలు పెంచాల్సిందే

పెద్దపల్లిరూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్నభోజనం అందిస్తున్న తమపై ఆర్థిక భారం పడుతోందని, వెంటనే మెస్ చార్జీలను పెంచాలని మధ్యాహ్న భోజన వర్కర్లు కోరారు. మండల విద్యాధికారి ఆఫీసు ఎదుట గురువారం నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం అందించారు. ప్రభుత్వం తమ సమస్యలకు పరిష్కారం చూపాలని, లేదంటే దసరా తర్వాత సమ్మెకు దిగుతామన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ రమేశ్‌తో పాటు వరలక్ష్మి, తిరుమల, యశోద, పద్మ ఉన్నారు.

షీటీం నిరంతర నిఘా

గోదావరిఖనిటౌన్: స్థానిక శారదానగర్‌లోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులకు షీటీం ఇన్‌చార్జి ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. షీటీం సభ్యురాలు స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. పట్టణ ప్రధాన కూడళ్లలో షీటీం నిరంతర నిఘా ఉంటుందని పేర్కొన్నారు. ఎవరైనా వేధింపులకు గురైతే 63039 23700 నంబర్‌కు లేదా డయల్ 100కు సమస్యలు తెలపాలని కోరారు. షీటీం సభ్యులు మౌనిక, సురేశ్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రసూన పాల్గొన్నారు.

జేఎన్టీయూలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్

రామగిరి: మంథని జేఎన్టీయూ కళాశాలలో గురువారం స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాకథాన్ పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచడమే కాకుండా వినూత్న ఆలోచనలకు వేదికలుగా హ్యాకథాన్‌లు నిలుస్తాయని ప్రిన్సిపాల్ డా.విష్ణువర్ధన్ అన్నారు. పోటీల్లో ఎంపికైన విద్యార్థులను రాష్ట్రస్థాయికి పంపిస్తామన్నారు. హ్యాకథాన్‌లో 21 టీంలు పాల్గొని తమ కొత్త నవకల్పనలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. వైస్ ప్రిన్సిపాల్ ఉదయకుమార్, కోఆర్డినేటర్ ఆజ్మీర నరహరి, ఆర్గనైజర్లు వంశీకృష్ణ, సాయిదీక్షిత్, శివకృష్ణ ,శ్రీధర్, స్టూడెంట్ కోఆర్డినేటర్లు దేవేంద్రచారి, రాజు, సంజన పాల్గొన్నారు.

విత్తనోత్పత్తి రైతుకు సన్మానం

ఎలిగేడు: వరి విత్తనాల ఉత్పత్తిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, వరి హైబ్రీడ్స్, వెరైటీస్ విత్తనాలను పండిస్తున్న మండలంలోని సుల్తాన్‌పూర్‌కు చెందిన మాజీ సర్పంచ్, రైతు అర్షనపల్లి వెంకటేశ్వర్‌రావును సన్మానించారు. హైదరాబాద్‌లో సీడ్స్‌మెన్ అసోసియేషన్ హైదరాబాద్ వార్షిక దినోత్సవాన్ని పురస్కరించుకుని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఇరిగేషన్ శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆయనను సన్మానించారు. సీడ్స్‌మెన్ అసోసియేషన్ అధ్యక్షుడు రామకృష్ణ, కార్యదర్శి పాల్గొన్నారు.



డీజే మన సంప్రదాయం కాదు



సుల్తానాబాద్‌రూరల్: బతుకమ్మ అంటే చప్పట్ల పండగ. ఈ పండుగనాడు సన్నాయిలు, వాయిద్యాలు, డప్పులు కొడుతుంటే మహిళలు బతుకమ్మని చెరువుదాకా తీసుకెళ్లేవారం. ఇప్పటి యువత డీజే సాంగ్‌లకు డ్యాన్స్‌లు చేస్తూ ఆడుతున్నారు. డీజేలు మన సంప్రదాయం కాదు.

– రజిత, సుల్తానాబాద్ మండలం

ఇల్లు సందడిగా మారుతుంది



సుల్తానాబాద్‌రూరల్: బతుకమ్మ పండుగ నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉంది. మన సంప్రదాయం, మన పూర్వీకులు ఆచరించిన పద్ధతులు, మానవ సంబంధాలు, రక్తసంబంధాలు. పండుగకు ఆడపడుచులు పుట్టింటికి రావడంతో ఆ ఇల్లు సందడిగా మారుతుంది.

– రమాదేవి, సుల్తానాబాద్ మండం

పండుగకు ఇంట్లో సందడి



రామగుండం: సద్దుల బతుకమ్మకు కుటుంబసభ్యులందరం ఒక్క చోటికి చేరడం ఎంతో ఆనందంగా ఉంటుంది. ఈరోజుల్లో అలాంటి మధుర క్షణాలు రావడం తక్కువైంది. సద్దుల బతుకమ్మకు ఎలాగైనా వీలు కల్పించుకొని తల్లిగారింటికి రావడంతో సందడి నెలకొంటుంది.

– జానపట్ల రమాదేవి, రామగుండం

కాత్యాయినీ దేవి నమోస్తుతే



జ్యోతినగర్: పూజల్లో భవానీ మాలధారణ భక్తులు



కమాన్‌పూర్: గుండారంలో..



పెద్దపల్లిరూరల్: శివాలయం వీధిలో..



జూలపల్లిలో..



కాల్వశ్రీరాంపూర్‌లో దుర్గాదేవికి ప్రత్యేక పూజలు



ఎలిగేడు: శ్రీభవానీ రామలింగేశ్వరాలయంలో..



పెద్దపల్లిరూరల్: భరత్‌నగర్‌లో..



పాలకుర్తి: రాణాపూర్‌లో..



ఓదెల: పొత్కపల్లిలో..

పెద్దపల్లిరూరల్/జ్యోతినగర్/జూలపల్లి/కమాన్‌పూర్/ఓదెల/పాలకుర్తి/కాల్వశ్రీరాంపూర్: దేవి నవరాత్రోత్సవాల సందర్భంగా గురువారం జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల్లో అమ్మవారు నాలుగోరోజు కాత్యాయనీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మండపాల్లో అన్నదానాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాలధారణ స్వాములు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు.

గని ప్రమాద మృతుల డిపెండెంట్లకు గ్రేడ్–3 క్లర్క్

గోదావరిఖని: సింగరేణి గని ప్రమాదంలో మరణించిన కార్మికుల డిపెండెంట్లకు గ్రేడ్–3 క్లర్క్ సూటబుల్ ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరించినట్లు ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. హైదరాబాద్‌లోని రీజినల్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో యాజమాన్యం, గుర్తింపు సంఘం త్రైపాక్షిక ఒప్పందంపై గురువారం సంతకాలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. గని ప్రమాదంలో చనిపోయిన ఉద్యోగుల డిపెండెంట్‌లకు 2009 అగ్రిమెంట్ ప్రకారం నాడు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఒప్పందం మేరకు సంస్థలో టెక్నికల్ అర్హత కలిగిన డిపెండెంట్‌లకు మాత్రమే సూటబుల్ ఎంప్లాయ్‌మెంట్ సూపర్‌వైజర్, టెక్నీషియన్స్‌గా అవకాశం కల్పించినట్లు వివరించారు.



ఒప్పందపత్రం అందుకుంటున్న గుర్తింపు యూనియన్ నాయకులు

నాన్‌టెక్నికల్ డిపెండెంట్లకు అండర్‌గ్రౌండ్ జనరల్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఇస్తున్నారన్నారు. ఈమధ్య కాలంలో మైన్ యాక్సిడెంట్‌లో చనిపోయిన వారి వారసులకు జనరల్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఇస్తే, ఈ ఒప్పందం ప్రకారం గ్రేడ్–3 క్లర్క్ ఉద్యోగం పొందవచ్చన్నారు. నాయకులు రంగయ్య, వైవీరావు, ఎల్లాగౌడ్, వీరభద్రం, సమ్మయ్య పాల్గొన్నారు.

కోల్ ఇండియా స్థాయిలో రాణించాలి

రామగిరి: కోల్ ఇండియా స్థాయిలో రాణించి సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్లు నరేంద్ర సుధాకర్‌రావు, కొలిపాక నాగేశ్వరరావు కోరారు. రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంపెనీ స్థాయి బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ పోటీలను గురువారం సెంటినరికాలనీ కమ్యూనిటీ హాల్ సీఈఆర్ క్లబ్‌లో ప్రారంభించారు. పోటీల్లో బెల్లంపల్లి–మందమర్రి, శ్రీరాంపూర్, రామగుండం–1-2, రామగుండం 3–భూపాలపల్లి, మణుగూరు–ఇల్లందు, కార్పొరేట్–కొత్తగూడెం ఆరు రీజియన్ల నుంచి సుమారు 150మంది క్రీడాకారులు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న జీఎంలు

గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం .రామచంద్రారెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి పి.మహేందర్, ఎస్‌వోటూ జీఎంలు బండి నారాయణ, సత్యనారాయణ, పర్సనల్ విభాగాధిపతి సుదర్శనం, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్‌వైజర్ రమేశ్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ అంజయ్య పాల్గొన్నారు.

పట్టు పురుగుల పెంపకంపై దృష్టిపెట్టాలి

జూలపల్లి: రైతులు మల్బరి తోటలు సాగు చేసి పట్టుపురుగుల పెంపకంపై దృష్టిపెట్టాలని హైదరాబాద్ సెరికల్చర్ కేంద్రం సంయుక్త సంచాలకులు ఎం.లత సూచించారు. మండలంలోని పెద్దాపూర్ రైతు పెసరు సూరమ్మ వ్యవసాయ క్షేత్రంలో మల్బరి పంట సాగు, పట్టుపురుగుల పెంపకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ములుగు పట్టు ప్రాంతీయ పరిశోధన కేంద్రం డాక్టర్ వినోద్‌కుమార్ యాదవ్, రాఘవేందర్, జిల్లా పట్టు పరిశ్రమ అధికారి సీహెచ్ తిరుపతిరెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో పట్టు పురుగుల పెంపకం లాభదాయకమని వివరించారు. మండలంలో ఇప్పటికే 15 ఎకరాల్లో సాగు చేశారని, పట్టుసాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉందని పేర్కొన్నారు. సిద్దిపేట ఏడీ ఇంద్రసేనారెడ్డి, కిషన్‌రెడ్డి, సత్యనారాయణ, బుర్ర రమేశ్, మారుతి, సూపరింటెండెంట్లు తార, దాస్, మహిళా రైతులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అధికారులు

దుర్గామాతకు ప్రత్యేక పూజలు



గోదావరిఖని: శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని గురువారం ఆర్జీ–3 ఏరియా ఓసీపీ–1 సీహెచ్‌పీలో మహా అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్జీ–3 జీఎం సుధాకర్‌రావు, ఏపీఏ జీఎం నాగేశ్వర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య, ఎస్‌వోటూ జీఎం బండి సత్యనారాయణ, ప్రాజెక్ట్ అధికారి జె.రాజశేఖర్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• గ్రామాల్లో ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేటలో ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ, హన్మంతునిపేటలో ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజీ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు వారంరోజుల పాటు నిర్వహించిన శిబిరాలు గురువారంతో ముగిశాయి. గౌరెడ్డిపేట సమావేశంలో ఎంపీవో ఫయాజ్‌అలీ హాజరయ్యారు. ప్రోగ్రాం అధికారి నరహరి ఉన్నారు.

హన్మంతునిపేటలో..

పెద్దపల్లి మండలం హన్మంతునిపేటలో ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజీ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు చేపట్టిన ప్రత్యేక శిబిరం ద్వారా గ్రామంలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టారు. వివరాలను కార్యదర్శి అశోక్‌కు సమర్పించారు. ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డి, ప్రోగ్రాం అధికారి సదయ్య, అధ్యాపకులు వేణు ఉన్నారు.

• ఆర్‌ఎంపీపై హత్యాయత్నం కేసులో పురోగతి?

గోదావరిఖని: స్థానిక రాంమందిర్ ఏరియాలోని సింగరేణి క్వార్టర్‌లో నివాసముంటున్న ఆర్ఎంపీ వైద్యుడు పరాంకుశం యశ్వంత్‌పై జరిగిన హత్యాయత్నం కేసు కొలిక్కివచ్చినట్లుగా తెలుస్తోంది. హత్యాయత్నం జరిగిన వెంటనే వన్‌టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని అన్ని కోణాల్లో విచారణ మొదలు పెట్టారు.

• పంచాయతీ వర్కర్స్ నూతన కార్యవర్గం

పెద్దపల్లిరూరల్: జిల్లా పంచాయతీ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) నూతన కార్యవర్గం గురువారం ఖరారైంది. జిల్లా అధ్యక్షుడిగా సీపెల్లి రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎండీ ఖాజా ఎన్నికయ్యారు. కోశాధికారిగా గౌసోద్దిన్, జిల్లా ఉపాధ్యక్షులుగా లచ్చయ్య, రాంచందర్, నాగయ్య, అశోక్, రాజబాబు, సహాయ కార్యదర్శులుగా నాగేశ్వర్, సురేశ్, శ్రీనివాస్, నరేశ్, గట్టయ్య, రవికుమార్ ఎన్నికయ్యారు. 11మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. జిల్లా గౌరవాధ్యక్షుడిగా ఎరవెల్లి ముత్యంరావు వ్యవహరిస్తారు.

• మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాళ్ల రాష్ట్ర అధ్యక్షుడిగా రాజ్‌కుమార్

ధర్మారం: మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాళ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఈరవేని రాజ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికనారు. హైదరాబాద్‌లో జరిగిన మోడల్ స్కూల్ ప్రిన్సిపాళ్ల అసోసియోషన్ సమావేశంలో రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజ్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు విద్యాలయం పీఈటీ సంజీవరావు తెలిపారు.

• గీత కార్మికుడికి గాయాలు

రామగిరి: ఘటన మండలంలోని లద్నాపూర్‌కు చెందిన నేరేళ్ల శంకర్ అనే గీత కార్మికుడు ఈత చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా నిచ్చెన అదుపుతప్పడంతో ప్రమాదవశాత్తు కింద పడి గాయాలపాలయ్యాడు. దీంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, తోటి గీత కార్మికులు కరీంనగర్ అసుపత్రికి తీసుకెళ్లారు. నడుము తొంటికి గాయాలయ్యాయి.

• మానేరు ప్రాంతవాసులు అప్రమత్తంగా ఉండాలి

ఓదెల: మానేరు ప్రాంతవాసులు అప్రమత్తంగా ఉండాలని పొత్కపల్లి ఎస్సై దికొండ రమేశ్ కోరారు. మండలంలో గురువారం కురిసిన భారీవర్షానికి మానేరు పొంగడంతో పరీవాహక ప్రాంతాల్లో మైక్‌లతో అప్రమత్తం చేశారు. ఎస్సై మాట్లాడుతూ మానేరు ప్రాంతాలైన మడక, కేశవపూర్, గుండ్లపల్లె, ఇందుర్తి, కనగర్తి, గుంపుల గ్రామస్తులు మానేరు వైపునకు వెళ్లొద్దని సూచించారు.

కాల్వశ్రీరాంపూర్: మానేరు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ పుల్లూరి జగదీశ్వర్‌రావు, ఎస్సై వెంకటేశ్ సూచించారు. పోచంపల్లి, మీర్జంపేట, మొట్లపల్లి, రాతుపల్లి, కూనారం, మంగపేట, మడిపెల్లి, పెగడపల్లి, ఆశన్నపల్లి గ్రామాల ప్రజలు నీటి ప్రవాహం దాటొద్దన్నారు.

• దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి

సుల్తానాబాద్/సుల్తానాబాద్‌రూరల్/జూలపల్లి/రామగుండం: దీన్‌దయాల్ ఉపాధ్యాయ ఆశయ సాధనకు కార్యకర్తలు పనిచేయాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. జిల్లావ్యాప్తంగా గురు వారం దీన్‌దయాల్ చిత్రపటానికి నివాళి అర్పించారు. అమ్మ పేరుతో నాయకులు మొక్కలు నాటారు.

• నర్సింగ్ కాలేజీలో వసూళ్లపై ఫిర్యాదు

పెద్దపల్లిరూరల్: గోదావరిఖని ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలో విద్యార్థుల నుంచి అక్రమంగా డబ్బు వసూలు చేస్తున్నారని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ రాజశేఖర్ ఆరోపించారు. గురువారం అడిషనల్ కలెక్టర్ వేణుకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు రావడం లేదని అందుకే విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్నట్టు పేర్కొంటున్నారని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్‌పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. సందీప్, అజయ్, అరవింద్, విఘ్నేశ్ ఉన్నారు.

• స్పెషల్ డ్రైవ్‌తో గోదావరి ఒడ్డు శుభ్రం

కోల్‌సిటీ: సమష్టి కృషితో స్వచ్ఛత సాధ్యమని రామగుండం బల్దియా డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి అన్నారు. స్వచ్ఛతా హీ సేవలో భాగంగా గురువారం స్థానిక గోదావరినది ఒడ్డున పుష్కరఘాట్ వద్ద 'ఏక్ దిన్ ఏక్ గంటా ఏక్ సాత్.., నేషన్‌వైడ్ వలంటరీ శ్రమదాన్' కార్యక్రమాన్ని నిర్వహించగా, నగరపాలక, మెప్మా సిబ్బందితో కలిసి డిప్యూటీ మేయర్ సమగ్ర పరిశుభ్రతపై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. గోదావరి ఒడ్డున ప్లాస్టిక్, చెత్తను ఏరివేశారు. అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సెక్రెటరీ ఉమామహేశ్వర్‌రావు, ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, మెప్మా సీవోలు ఊర్మిళ, శ్వేత, ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

• పోచమ్మ ఆలయానికి పునరుద్ధరణ పనులు

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ఆకెనపల్లి గ్రామ పోచమ్మ ఆలయానికి కాంగ్రెస్ మండల కోఆర్డినేటర్ గాదె సుధాకర్ తన సొంత ఖర్చులతో పునరుద్ధరణ పనులు చేపట్టారు. రూ.22వేలతో ఆలయానికి రేకులషెడ్డు నిర్మించారు.

ఆర్జీ–1 ఏరియాలో స్వచ్ఛతాహీ సేవా



పిచ్చిమొక్కలు తొలగిస్తున్న అధికారులు

గోదావరిఖని: కేంద్ర బొగ్గుగనుల మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు గురువారం స్థానిక పవర్‌హౌస్‌కాలనీ గ్రంథాలయం వద్ద శ్రమదానం నిర్వహించారు. పిచ్చిమొక్కలు తొలగించి పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, ఎన్విరాన్మెంట్ అధికారి మల్లికార్జున్‌యాదవ్, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, సివిల్ డీజీఎం వరప్రసాద్, పర్చేస్ అధికారి బీమా, డీవైపీఎం వేణు, సీనియర్ పీవో శ్రావణ్‌కుమార్, హనుమంతరావు పాల్గొన్నారు.

ఆర్జీ–1 జీఎం ఆఫీస్‌లో బతుకమ్మ వేడుకలు



గోదావరిఖని: ఆర్జీ–1 జీఎం కార్యాలయంలో గురువారం ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. వేడుకలను జీఎం లలిత్‌కుమార్ ప్రారంభించగా, సేవా అధ్యక్షురాలు అనిత, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, ఫైనాన్స్ డీజీఎం ధనలక్ష్మి బాయి, పర్చేస్ అధికారి బీమా, లేడీస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

రామగిరి: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని, పరిసరాలు శుభ్రంగా ఉండేలా ప్రతీఒక్కరు కృషి చేయాలని ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు నరేంద్ర సుధాకరరావు, కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా గురువారం జీఎం కార్యాలయంలో ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్ అనే కార్యమం ప్రారంభించారు. పరిసరాలు శుభ్రం చేశారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటరమణ, ఇన్‌చార్జి ఎస్‌వోటూ జీఎం సత్యనారాయణ, పర్యావరణ అధికారి రాజారెడ్డి, సివిల్ డీజీఎం రాజేంద్రకుమార్, పర్సనల్ విభాగాధిపతి సుదర్శనం, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్ పాల్గొన్నారు.



శుభ్రం చేస్తున్న జీఎంలు సుధాకర్‌రావు, నాగేశ్వరరావు



జ్యోతినగర్: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



మంథని: వేడుకల్లో మంత్రి శ్రీధర్‌బాబు

బతుకమ్మ సంబరాలు

పెద్దపల్లిరూరల్/గోదావరిఖని/మంథని/సుల్తానాబాద్/రామగిరి/కమాన్‌పూర్/జ్యోతినగర్: జిల్లా వ్యాప్తంగా గురువారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంథనిలోని రెడ్డి సేవా సంఘం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, మంథని కోర్టు ఆవరణ, పెద్దపల్లి మండలం రాఘవాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్లో, గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, సుల్తానాబాద్ శ్రీవాణి జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాల, సెంటినరీకాలనీ జేఎన్టీయూ కళాశాల, కమాన్‌పూర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.



పెద్దపల్లిరూరల్: ఎన్‌పీడీసీఎల్ ఉద్యోగులు



గోదావరిఖని: బతుకమ్మతో ఎమ్మెల్యే సతీమణి



మంథని: వేడుకల్లో సీనియర్ సివిల్ జడ్జి భవాని



రామగిరి: జేఎన్టీయూ కళాశాలలో..

బీఎంఎస్ నూతన కమిటీ నియామకం

రామగిరి: ఆర్జీ–3 ఏరియా ఉపాధ్యక్షుడు ఆర్కాల ప్రసాద్‌గౌడ్, బ్రాంచ్ కార్యదర్శి రౌతు రమేశ్ అధ్వర్యంలో గురువారం ఏపీఏ గని బీఎంఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. పిట్ సెక్రటరీగా మీనుగు సంతోష్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీగా కందుల మహేశ్, చాట్ల వెంకటేశ్, పిట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా కనగంటి మహేశ్, సాగర్, తిరుపతి, రిలే ఏ, బీ, సీ, డీ, 8 పీఎం ఇన్‌చార్జిలుగా అరుణ్, బిమరి సంతోష్, వెంకటసాయి, రమేశ్, లక్ష్మణ్‌ను ఎన్నుకున్నారు. బదిలీపై వెళ్తున్న సునీల్ కుమార్‌ను బీఎంఎస్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఆర్జీ–3 ఏరియా ఆర్గనైజర్ సెక్రటరీ జాడి వెంకటేశ్, ఓసీపీ–1 పిట్ సెక్రటరీ పాక కృష్ణ పాల్గొన్నారు.

పేద ప్రజల మేలుకే జీఎస్టీ తగ్గింపు



నివాళి అర్పిస్తున్న నేతలు

పెద్దపల్లిరూరల్: పేద, మధ్యతరగతి ప్రజల మేలు కోసమే పీఎం నరేంద్రమోదీ జీఎస్టీ స్లాబ్‌ను గణనీయంగా తగ్గిస్తూ చారిత్రక నిర్ణయం తీసుకున్నారని మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం పండిట్ దీన్‌దయాల్ జయంతి (అంత్యోదయ దివస్) సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పార్టీ నేతలతో కలిసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. జిల్లా ప్రధానకార్యదర్శులు పల్లె సదానందం, అశోక్‌రావు, ఠాకూర్ రాంసింగ్, జంగ చక్రధర్‌రెడ్డి, మఠం నర్సింగం, సమ్మయ్య, క్రాంతి, మనోహర్, దిలీప్, సందీప్, రమేశ్, రాజు, విజయ్ తదితరులున్నారు.